క్లుప్తంగా

ఓటర్ల సొమ్ము.. లీడర్లు స్వాహా

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో ఆయా పార్టీలు ఓట్లు తమ ఖాతాలో వేసుకునేందుకు నగదు పంపిణీ కార్యక్రమానికి తెరలేపారు. ఇందుకోసం స్థానికంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తమ సొంత వ్యక్తులను సైతం నియమించారు. అయితే స్థానిక నాయకులు అభ్యర్థులు పంపించిన మొత్తాన్ని ఓటర్లకు ఇవ్వకుండా తమ జేబులో వేసుకున్నారు. ముందుగా నిర్ణయించుకున్న ఓటర్లందరికీ నగదు ఇవ్వకుండా ఇచ్చినట్టుగా లెక్కలు రాసిపెట్టారు. దీంతో నగదు అందని ఓటర్లు నిలదీతలకు దిగారు. ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణంలో అధికార పార్టీ నాయకులు ఈ వ్యవహారంలో ముందువరుసలో ఉన్నట్లు ఓటర్లు పేర్కొన్నారు. ఏదిఏమైనా నగదు పంపిణీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు ఈ ఎన్నికల్లో బాగానే గిట్టుబాటు అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు

రాజాపేట : మండలానికి చెందిన పలువురు నాయకులు ఆలేరు శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీపడుతున్నారు. వీరిలో బహుజన్ ముక్తిపార్టీ అభ్యర్థి పెంట రమేష్ నెమిల గ్రామంలో, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థి నుచ్చు శివకుమార్, స్వతంత్ర అభ్యర్థులు కొలిపాక బాలరాజు నెమిలలో, భూక్యా గణేష్ పుట్టగూడెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మునుగోడులో 91.51శాతం పోలింగ్

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే.దామోదర్‌రావు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 2,52,648 ఓటర్లకు గాను పురుషులు 1,16,114 మంది, మహిళలు 1,15,0082 మంది, మొత్తం 2,31,197 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆర్‌ఓ తెలిపారు. నియోజకవర్గంలో 91.51 శాతం పోలింగ్ నమోదయిందని వివరించారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియను అధికారులు ప్రారంభించగా రాత్రి ఎనిమిది గంటల వరకు పోలింగ్ కొనసాగింది. రెండు గంటలకు ఒకసారి అధికారులు ఓటింగ్ శాతాన్ని ప్రకటించారు.

మండలాల వారీగా ..

చౌటుప్పల్‌లో 62,869 ఓట్లకుగాను 58,153 ఓట్లు పోలయ్యాయి. 92.50 శాతం పోలింగ్ నమోదయింది, నారాయణపురంలో 38,542 ఓట్లకు గాను 35,521 ఓట్లు పోల్ కాగా 92.16 శాతం, గట్టుప్పలలో 15,100 ఓట్లకు గాను 13,704 ఓట్లు, 90.75 శాతం, మునుగోడులో 36,816 ఓట్లకు గాను 33,825 పోల్ కాగా 91.88 శాతం, చండూరులో 34,619 ఓట్లకుగాను 31,694 ఓట్లు పోల్‌కాగా 91.55 శాతం, నాంపల్లిలో 35,122 ఓట్లకుగాను 32,129 ఓట్లు కాగా 91.48 శాతం, మర్రిగూడంలో మొత్తం 29,580 ఓట్లకు గాను 26,171 ఓట్లు పోల్ కాగా 88.48 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో అత్యధికంగా చౌటుప్పల్‌లో 92.50 శాతం, అత్యల్పంగా మర్రిగూడంలో 88.48 శాతం పోలింగ్ నమోదయింది. కాగా వివిధ మండలాల నుంచి ఈవీఎంలను అధికారులు చండూరు మండల కేంద్రంలోని డాన్ బొస్కో కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించారు. అనంతరం వాటిని నల్లగొండలోని ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలించారు.

అమెరికా నుంచి వచ్చి ఓటుహక్కు వినియోగం

శాలిగౌరారం: అమెరికాలో విద్యనభ్యసిస్తున్న శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన జమ్ము అనిల్‌పవన్‌కుమార్ బుధవారం రాత్రి స్వదేశానికి వచ్చి గురువారం తన ఓటును వినియోగించుకున్నాడు. శాలిగౌరారంకు చెందిన జమ్ము రమేశ్-శ్రీలత దంపతుల కుమారుడు జమ్ము అనిల్‌పవన్ బీఫార్మసీ పూర్తిచేసి మాస్టర్‌డిగ్రీ కోసం గత సంవత్సరం అమెరికా దేశంలోని ఓహిఓ పట్టణానికి వెళ్లాడు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేకంగా వచ్చాడు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరిన ఓటర్లు
- పలు చోట్ల ఈవీఎంల మొరాయింపు. మరికొన్ని చోట్ల స్వల్ప ఘర్షణలు



భువనగిరి : భాగాయత్ స్కూల్‌లో బారులుదీరిన ఓటర్లు



భువనగిరి : ఆర్‌బీనగర్ దేదీప్య హైస్కూల్‌లో క్యూ లైన్‌లో ఓటర్లు

భువనగిరి : భువనగిరి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులుదీరారు. 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటలు దాటిన తరువాత క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. తాతానగర్‌లోని ప్రాథమిక పాఠశాల, బాగాయత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక మహిళా కేంద్రాలతో పాటు గాంధీనగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో దివ్యాంగుల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాంనగర్‌లోని మాంటిస్సోరీ స్కూల్‌లో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది.

భువనగిరి రూరల్ : ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ మంచు కురియడంతో ఓటర్లు పోలింగ్ బూతులకు ఆలస్యంగా వచ్చారు. సమాత్‌పల్లిలో 102 సంవత్సరాలు వయస్సు కలిగిన అతికం రుక్కమ్మ, నాగిరెడ్డిపల్లిలో 90సంవత్సరాలు వయస్సు కలిగిన కృష్ణారెడ్డితో పాటు పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం అభ్యర్థులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, కొండమడుగు నర్సింహ కేంద్రాలను పరిశీలించారు.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 161 పోలింగ్ కేంద్రంలో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. వంకమామిడిలోని 184 పోలింగ్ కేంద్రంలో అరగంటపాటు ఈవీఎం మొరాయించడంతో అధికారులు ఈవీఎంను సవరించి పోలింగ్ ప్రారంభించారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని 22 గ్రామాల్లో మొత్తం 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలవ్యాప్తంగా 42,851 ఓటర్లు ఉండగా 39,729మంది ఓట్లు పోలయ్యాయి. మండలంలో 92.71 శాతం పోలింగ్ నమోదయ్యిందని అసిస్టెంట్ ఎన్నికల అధికారిణి వీరాభాయి తెలిపారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సీఎస్ మహేశ్వరన్ సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి పోచంపల్లితో పాటు దంతూర్, వంకమామిడి, జిబ్లక్‌పల్లి, భీమనపల్లి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిబ్లక్‌పల్లి పోలింగ్ కేంద్రం సమీపంలో గుమిగూడిన ప్రజలను చెదరగొట్టే క్రమంలో పరుగులు తీస్తున్న పగడాల గణేశ్ అనే యువకుడు కింద పడడంతో అతని కాలు విరిగింది. చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.

బొమ్మలరామారం : మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 28,692ఓట్లు పోలైనట్లు తహసీల్దార్ శ్రీనివాస రావు తెలిపారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించేందుకు రాక ఒక పార్టీకి చెందిన నాయకుడి ఎలాంటి ఆథరైజేషన్ లేకుండా పోలింగ్ కేంద్రంలోకి ఎలా అనుమతి ఇస్తారని స్థానిక కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు.

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో 23 గ్రామాలకు 34 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కూరెల్ల, తుక్కాపురం, ఆత్మకూరు(ఎం)లో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. 91.94 శాతం ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలోని పారుపల్లిలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ దంపతులు, కూరెల్లలో డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



భూదాన్‌పోచంపల్లి : ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



సంస్థాన్ నారాయణపురం : క్యూలో నిల్చున్న మహిళా ఓటర్లు



చౌటుప్పల్ : ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న మహిళలు

ఓటరుకు గుండెపోటు..

మండల కేంద్రంలో ఓటు వేయడానికి వచ్చిన గడ్డం సత్యనారాయణ మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌కు ఓటు వేయడానికి వచ్చాడు. ఓటు వేసి తిరిగి పోలింగ్ కేంద్రం నుంచి వెళుతుండగా గుండెపోటుకు గురై కింద పడిపోయాడు. వెంటనే సీపీఆర్ విధానంతో ప్రాథమిక చికిత్సను అందించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

రామన్నపేటలో.

రామన్నపేట : శాసనసభ ఎన్నికలు మండల వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటి నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులుదీరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ చింతా మోతీరాం, ఎస్‌ఐ లక్ష్మయ్య ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి బోగారంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య రామన్నపేటలోని 39వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. డీసీపీ అరవింద్ కుమార్ రామన్నపేటతో పాటు పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బోగారంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

అడ్డగూడూరు : అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 30పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 22,384 మంది ఓటర్లు ఉండగా 20,036 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 89.51శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ శేషగిరిరావు తెలిపారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మల్లాపురం, రామాజీపేట, పెద్దకందుకూరు, మాసాయిపేట గ్రామాల్లో స్వల్ప ఘటనలు చోటు చేసుకున్నాయి. మండలంలోని వంగపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత కుటుంబ సభ్యులతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సైదాపురంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలవ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని డాకు తండా, గాంధీనగర్, రాధానగర్ తండాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ నిలిచిపోయింది. 99వ పోలింగ్ కేంద్రంలో కందాల సత్తయ్య ఓటును, 100వ పోలింగ్ కేంద్రంలో గుజ్జ గ్రామానికి చెందిన ఎర్ర సందీప్ ఓట్లను గుర్తు తెలియని వ్యకులు వేయడంతో టెండర్ ఓట్లు వేయించారు. సంస్థాన్ నారాయణపురంలో మహిళ పోలింగ్ కేంద్రం, మోడల్ కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిద్దారు. జనగాం, సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక తదితర పోలింగ్ కేంద్రల వద్ద రాత్రి వరకు పోలింగ్ జరిగింది.

రాజాపేట : మండలవ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 74.62 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ దామోదర్ తెలిపారు. రాజాపేట మండల కేంద్రంలోని 100 పోలింగ్ స్టేషన్‌లో రెండు సార్లు ఈవీఎం మొరాయించడంతో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.

తుర్కపల్లి: మండలవ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ధర్మారం పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన ఈవీయం మిషన్ కొద్ది సేపు మొరాయించి పనిచేయలేదు. అధికారులు వెంటనే స్పందించి ఆ స్థానంలో మరో మిషన్ ఏర్పాటు చేసి ఓటింగ్‌ను కొనసాగించారు. మండలంలో 90.99 శాతం పోలింగ్ నమోదైందని తహసీల్దార్ దేశ్యానాయక్ తెలిపారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాలలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల తోపులాట జరగడంతో స్థానిక ఎస్‌ఐ యాకన్న ఆందోళనకారులను చెదరగొట్టారు. మండల వ్యాప్తంగా 35కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 25,339 మంది ఓటర్లు ఉండగా 23,425మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 92.44శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

మోటకొండూర్: మండలవ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని 211 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించింది. ఈవీఎంను మార్చి ఓటింగ్‌ను కొనసాగించారు.

వలిగొండ : మండలంలో జరగిన అసెంబ్లీ ఎన్నికలు గురువారం ముగిశాయి. ఓటర్లు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ పహారాలో ఓటింగ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్‌ను అదనపు పోలీస్ కమిషనర్ తరుణ్ జోషీ సందర్శించి శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. మండల వ్యాప్తంగా 90.65శాతం నమోదైనట్లు తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.





భువనగిరి పట్టణంలో ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న యువతులు

మోత్కూరు : అసెంబ్లీ ఎన్నికలు మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. దాచారంలోని 30బూత్‌లో, మోత్కూరు 1వబూత్‌లో, పాడిచేడు 28వబూత్‌లో కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌కుమార్ కొండగడప, మోత్కూరు, అనాజిపురం, బుజిలాపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. దత్తప్పగూడెం గ్రామంలోని బూత్ 26లో అధికారులు ఈవీఎం వద్ద తెర ఏర్పాటు చేయక పోవడంతో యాదాద్రి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఓటు వేసేటప్పుడు బహిరంగంగా ఓటు హక్కు వినియోగించుకుంటూ ఫొటో దిగడంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో స్థానిక పీఓకు ఫిర్యాదు చేసినట్లు అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పన్రెపాటి యుగేందర్ తెలిపారు. మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల బందోబస్తును సిబ్బందితో నిర్వహించగా వైటీడీఏ ఏసీపీ సైదులు పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. కాగా మండలంలో 31పోలింగ్ బూత్‌ల పరిధిలో 26,953 ఓటర్లు ఉండగా 22,881 ఓట్లు పోలయ్యాయి. మండలంలో 85శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. 58,453 ఓట్లు పోలవగా 92.98 శాతం పోలింగ్ నమోదయ్యింది. పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలోని 33వ బూత్‌లో ఓటింగ్ ప్రారంభ సమయంలో ఈవీఎం మొరాయించింది. గంట సేపటి తర్వాత ఓటింగ్ కొనసాగింది. సీఐ ఎస్.దేవేందర్ ఎప్పటికప్పుడు బందోబస్తును పర్యవేక్షించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా జరిగిన ఎన్నికలు ప్రశాంతం ముగిశాయి. మండలంలోని 31 గ్రామపంచాయతీల పరిధిలో 38,542 ఓట్లకు గానూ 54 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరిగింది. ఇందులో 35,728 మంది ఓటర్లు (92.44శాతం ఓటు వినియోగించుకున్నారు.

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. యాదగిరిగుట్ట పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాలలోని 145వ బూత్‌లో రాత్రి 7గంటల వరకు, మండలం మాసాయిపేటలోని 132,133 పోలింగ్ బూత్‌లలో 8గంటల వరకు పోలపోలింగ్ జరిగింది. యాదగిరిగుట్ట మున్సిపాలిటిలోని 145, 146, 147 పోలింగ్ బూత్‌లను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సి.ఎస్.మహేశ్వరన్ సందర్శించారు.



బొమ్మలరామారం : మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు



గుట్టలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఓటు వేసినట్లు చూపెడుతున్న మహిళలు



యాదగిరిగుట్టలో వీల్‌చైర్‌పై వృద్ధుడిని తీసుకెళ్తున్న సహాయకులు



భూదాన్‌పోచంపల్లిలో..



మోటకొండూరు : 211బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో బయట కూర్చున్న ఓటర్లు



రాజాపేట : ఓటు వేసేందుకు క్యూలోఉన్న ఓటర్లు



మోత్కూరు : దత్తప్పగూడెంలో ఓటు వేస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి



తుర్కపల్లి : మాదాపూర్‌లో ఓటు వేసేందుకు దివ్యాంగురాలిని ఎత్తుకొస్తున్న సహాయకులు



ఆత్మకూరు(ఎం)లో ఓటర్ స్లిప్పులను చెక్ చేసి పంపిస్తున్న పోలీసులు



భువనగిరి : మాంటిస్సోరి స్కూల్‌లో రాత్రయినా ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



సంస్థాన్ నారాయణపురం : ఆలస్యంగా వచ్చిన ఓటర్లను వెనక్కి పంపిస్తున్న పోలీసులు



మోత్కూరు : పాలడుగు పోలింగ్ బూత్ వద్ద బారులుదీరిన ఓటర్లు



తుర్కపల్లి : బీమార్రిగూడెంలో ఓటర్ల బారులు



ఆత్మకూరు(ఎం)లో..



వలిగొండలో..



రామన్నపేటలో..



గుండాల : బ్రాహ్మణపల్లిలో ..

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

భువనగిరిక్రైం : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును మండలంలోని ఆయా గ్రామాల్లో వినయోగించుకున్నారు. అనంతారం గ్రామంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, వడపర్తి లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాయిగిరి పాఠశాలలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కుకు వినియోగించుకున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య సైదాపురం, బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ తుర్కపల్లిలో..మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు రాజాపేట మండలం పారుపల్లిలో, మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లిలో, కుడుదుల నగేష్ ఆలేరు మండలం రాఘవాపురంలో, డీఎల్‌డీఏ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి ఆత్మకూరు(ఎం)లో, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, గుండాల మండలం నూనెగూడెంలో ఓటు వేశారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని వడపర్తి లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ముత్తిరెడ్డిగూడెంలో సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ, బస్వాపురంలో ఎంపీపీ నరాల నిర్మల, నాగిరెడ్డిపల్లిలో రమణానందమహర్షి ఓటు వేశారు.

సంస్థాన్ నారాయణపురం: బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి లింగవారిగూడెంలో, బీజేపీ అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి మల్లారెడ్డిగూడెంలో, సీపీఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి దంపతులు గొల్లగూడెంలో, డీఎస్పీ అభ్యర్థి గాలయ్య పుట్టపాకలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



వలిగొండలో కుటుంబ సభ్యులతో ఓటు వేసి సిరా చూపెడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



యాదగిరిగుట్ట : సైదాపురంలో ఓటు వేసినట్లు చూపుతున్న బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు



రాయిగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు కుటుంబ సభ్యులు





భువనగిరిరూరల్ : ఓటు వినియోగించుకున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి



మోటకొండూర్ : కదిరేనీగూడెంలో ఓటు వేసి చూపుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

రహదారులు వెలవెల

- ఓటెయ్యడానికి స్వగ్రామాలకు వెళ్లిన ప్రజలు
- రోడ్లపై కనిపించని రద్దీ

భువనగిరి టౌన్ : జిల్లా కేంద్రంలో ఎప్పుడు రద్దీగా ఉండే రహదారులు గురువారం నిర్మానుష్యంగా మారాయి. ప్రజలు ఓటు వేయడానికి స్వగ్రామాలకు తరలివెళ్లారు. దీంతో పట్టణంలోనూ ప్రజలు ఓటు వేసి వారి కుటుంబీకులతో ఇంట్లోనే కాలక్షేపం చేశారు.

2 కిలోమీటర్ల దూరం వెళ్లి.. ఓటేసి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వాసులకు ఓటేయడానికి తిప్పలు తప్పలేదు. సుమారు రెండున్నర కిలోమీటర్లు దూరం వెళ్లి ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. కాలనీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో సమీపంలో ఉన్న హుస్నాబాద్‌కు వెళ్లి ఓటు వేయాల్సి వచ్చింది.



భువనగిరిలో నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి